
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | ఆదివారం 4 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-





# గణపతి సచ్చిదానంద స్వామీజీ సేవలు స్ఫూర్తిదాయకం

- ఆధ్యాత్మిక ప్రపంచంలో స్వామీజీకి ప్రత్యేక స్థానం
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- యువత సేవా మార్గంలో పయనించాలి
- కుల మతాలకతీతంగా ఐకమత్యంగా ఉండాలి
- దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపు









## భగీరథ మహర్షికి సీఎం చంద్రబాబు ఘన నివాళి

**(అంకుశం, అమరావతి, మే 4):**

భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.



## భగీరథుని కఠోర దీక్ష మరువలేనిది

- వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత
- గాజువాక దుర్గానగర్ లో భగీరథుని విగ్రహావిష్కరణ
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా భగీరథుని జయంతి వేడుకలు



**అంకుశం, విశాఖపట్నం, మే 4)**

భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి దీక్షకు సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారిని వెనుక బడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్. సవిత పేర్కొన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం 71 వ వార్డు, గాజువాక దుర్గానగర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి భగీరథ జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. - మిగతా 2లో

# భారీ వర్షాలు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి కొలుసు పార్థసారథి

**(అంకుశం, అమరావతి, మే 4 ):**



అకాల వర్షాలు కారణంగా అధికారులను అప్రమత్తంగాఉండాలని, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ముఖ్యంగా నూజివీడు నియోజకవర్గంలో అకాల వర్షం కారంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు, సహాయ సహకార కేంద్రాలు, నివారణ చర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు.జిల్లా ,మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్%డ%బి, అధికారులందరూ సమన్వయంతో పని చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం, త్రాగునీరు,సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు, నూజివీడు నియోజకవర్గంలో హార్టికల్చర్ ,మామిడి పంట నష్ట వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలన్నారు,అవసరం మేరకు మెడికల్ క్యాంపులు, ఏర్పాటు చేయలన్నారు, ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా పూర్తి భద్రతా చర్యలు చేపట్టాలన్నారు, రహదారుల అంతరాయం తక్షణమే నివారించాలన్నారు, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు,ఖ

# గణపతి సచ్చిదానంద స్వామీజీ సేవలు స్ఫూర్తిదాయకం





**అంకుశం ప్రతినిధి అనంతపురం మే 4** నేటి సమాజంలో యువత సేవా మార్గాన్ని ఎంచుకోవాలని ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా అందరికీ సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపునిచ్చారు అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని జయలక్ష్మి పురం నందు దత్తపీఠం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ జయలక్ష్మి పురాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని వేద పాఠశాల నిర్మించడం జరుగుతుందని ప్రభుత్వం దత్త పీఠం అన్ని విధాల సహకారం అందించాలని స్వామీజీ మంత్రులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీశ్రీ విజయనంద తీర్థ స్వామీజీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ మాజీ విజిలెన్స్ కమిషనర్ నరసింగప్ప మాడుగుల శర్మ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు సమావేశానికి ముందు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇతర ప్రజాప్రతితులు పలు ప్రారంభోత్సవాలు చేశారు జయలక్ష్మి పురంలో హాస్పిటల్ అన్నపూర్ణాదేవి హాల్ ఇతర కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ విజయానందతీర్థ స్వామీజీ వారు మాట్లాడుతూ జయలక్ష్మి పురంలో రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దత్త భక్తులందరూ ఇందులో భాగస్వాములు కావాలని దత్త సేవలో అందరికీ మంచి జరగాలని స్వామీజీ ఆశీర్వదించారు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మన ప్రాంతం వారు కావడం ఆయన ఈ రాష్ట్రానికి దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అందరికీ ఆచరణీయమని అన్నారు తాను 30 సంవత్సరాల క్రితం స్వామీజీని కలవడం జరిగిందని అప్పుడు ఎలా ఉన్నారో స్వామీజీ ఇప్పుడు అలానే ఉన్నారని ఇది తనకు ఆశ్చర్యం కలగజేస్తుందని స్వామీజీలో ఏ మార్పు లేదని పయ్యావుల కేశవ్ అన్నారు ప్రపంచ ఆధ్యాత్మిక చరిత్రలో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ కి ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆయన ప్రవచనాలతో లక్షలాదిమంది సన్మార్గంలో పయనిస్తున్నారని అన్నారు స్వామీజీ దేశానికి చూపినట్లు స్ఫూర్తితో ప్రభుత్వము మేమందరము పని చేస్తున్నామని ప్రభుత్వం తరపున దత్త పీఠం కి అన్ని విధాల సహకారం ఉంటుందని స్వామీజీ చేసే మంచి కార్యక్రమానికి మా సహకారము సహాయక సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పయ్యావుల కేశవ్ ప్రకటించారు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత మాట్లాడుతూ తాను మొదటిసారిగా స్వామీజీని దర్శించుకున్నానని తన జీవితం ధన్యమైందని స్వామీజీ సేవలో రాబోవు రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు గణపతి సచ్చిదానంద స్వామీజీ కన్నతల్లి రుణం తీర్చుకున్నారని సొంత గ్రామాన్ని అన్ని రంగాల్లో జయలక్ష్మి పురాన్ని అభివృద్ధి చేయడానికి స్వామీజీ చేస్తున్న కృషి మా అందరికీ స్ఫూర్తినిస్తుందని పరిటాల సునీత అన్నారు బొమ్మపర్తి జయలక్ష్మి పురం అభివృద్ధికి మంత్రి పయ్యావుల కేశవ్ నిధులు విడుదల చేసి ఈ ఆశ్రమాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి సహకారం అందించాలని పరిటాల సునీత మంత్రికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ రమేష్ శ్రీనాథ్ కాశీ స్వామిశర్మ తిరుపాలు ఇతర దత్తపీఠ సభ్యులు పాల్గొన్నారు పెద్ద ఎత్తున జయలక్ష్మి పురానికి దత్త భక్తులు తరలివచ్చారు నాలుగు రోజులపాటు శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీఅనంతపురం జిల్లా పర్యటన నేటితో ముగిసింది సమావేశమనంత్రం పాల్గొన్న మంత్రి ఇతర ప్రజాప్రతినిధులకు స్వామీజీ మైసూర్ ప్రసాద్ దత్త పీఠం తరపున సన్మానించి మెమొంటోలను అందజేశారు

# భగీరథుని కఠోర దీక్ష మరువలేనిది




-**మొదటిపేజీ తరువాయి**

భగీరథ మహర్షి జయంతి మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా మంత్రివర్యులు ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భగీరథుని యొక్క ఆశయాలను కొనియాడారు. ఆయన చేసిన కఠోర శ్రమ, చూపిన దీక్ష ఎప్పటికీ మరువలేనిదని ఆమె అన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో బీసీలు అధికంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. బీసీలు అభివృద్ధి చెందడానికి చదువు యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఉప్పర కులాన్ని సగరుగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి అభినందనీయమన్నారు. ఇటువంటి మహనీయులు కృషి గుర్తు చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మని తెలియజేశారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ కార్యక్రమం ఇక్కడ జరగడం ఆనందంగా ఉందని అన్నారు. చరిత్రను తరతరాలకు అందించే ముఖ్యమంత్రి గారి నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. భగీరథుడు మానవాళికి చేసిన కృషిని అందరూ గుర్తుంచుకోవాలని, ఆయన వారసులుగా ఆ కృషిని ఎప్పటికీ మరవకూడదని సూచించారు. ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ భగీరథుని వారసులుగా ఒకప్పుడు ముందున్న సగరులు ప్రస్తుతం వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అక్షరాస్యత యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వం బీసీలకు సుమారు 2000 కోట్ల రూపాయల రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, వెనుకబడిన తరగతుల కోసం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ .మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి మరియు ఉత్పాదకత పెంపునకు 'ఆదరణ 3' పేరుతో 18 రకాల వృత్తుల వారికి పనిముట్లు అందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు బీసీ కార్పొరేషన్‌ను సంప్రదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, భగీరథుని కఠోర శ్రమ మరియు కష్టపడే తత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. జిల్లాలో 60 కోట్ల రూపాయల అంచనాలతో 2500 యూనిట్లు మంజూరు చేయనున్నారని, ఇప్పటికే 400 యూనిట్లు గుర్తించామని తెలిపారు. పేదలకు మెరుగైన జీవనం అందించేందుకు 'బంగారు కుటుంబం' వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నంలో 73 వేల బంగారు కుటుంబాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, స్థానిక కార్పొరేటర్లు,వార్డు సభ్యులు బీసీ సంఘం నాయకులు, ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాకు కావాల్సింది భాగస్వాములు.. బోధకులు కాదు



**న్యూఢిల్లీ:** యూరోపియన్ దేశాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ధ్వజమెత్తారు జైశంంకర్. యూరోపియన్ దేశాలు భారత భౌగోళిక రాజకీయ వైఖరిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. భారతదేశానికి భాగస్వాములు కావాలని, అంతే కానీ బోధకులు అవసరం లేదని చురకలంటిచారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరిగిన ఆర్కిటిక్ సర్కిల్ ఇండియా ఫోరం సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐస్లాండ్ మాజీ అధ్యక్షుడు గ్రిమ్సన్ తదితరులతో జరిగిన చర్చావేదికలో యూరప్ తీరును జైశంకర్ బహిర్గతం చేశారు. యూరప్ దేశాల నుంచి భారత్ ఏం కోరుకుంటుదని అడిగిన ప్రశ్నలో భాగంగా జై శంకర్ఇలా సమాధానమిచ్చారు. 'మనం ప్రపంచాన్ని చూసినప్పుడు, భాగస్వాముల కోసం చూస్తాం. ముఖ్యంగా కొన్ని విదేశాలు చాలా బోధనలు చేస్తారు, వాటిని సొంత దేశంలో ఆచరించరు. కొన్ని యూరప్ దేశాలు ఇప్పటికీ ఈ సమస్యతో పోరాడుతున్నాయని నేను నమ్ముతున్నాను' అని అన్నారు. ఇప్పుడు యూరప్ దేశాలు వాస్తవిక వైపు అడుగులు వేయగలరా లేదా అనేది చూడాలి. మనం భాగస్వామ్యాన్ని చేసుకోవాలంటే, కొంత అవగాహన ఉండాలి, కొంత సున్నితత్వం ఉండాలి, పరస్పర ప్రయోజనాల పట్ల అవగాహ ఉండాలి, ప్రపంచం ఎలా పనిచేస్తుందో గ్రహించాలి, ఈ విషయంలో కొన్ని యూరప్ దేశాలు సమర్థవంతంగా ఉండగా, మరికొన్ని వెనుకబడి ఉన్నాయన్నారు. గతంలో కూడా యూరప్ దేశాల తీరుపై జైశంకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి సమస్యల్ని ప్రపంచ సమస్యలుగా చూపిస్తారని, ప్రపంచ సమస్యల్ని మాత్రం వారు పట్టించుకోరంటూ వ్యాఖ్యలు చేశారు.

## వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై రేపు 'సుప్రీం'లో మళ్లీ విచారణ..!



కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపు సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరుపనున్నది. గత విచారణ సమయంలో చట్టంలోని రెండు వివాదాస్పద నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కేంద్రం హామీ ఇచ్చింది. మే 5వ తేదీ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించొద్దని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. గత విచారణ సందర్భంగా కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అన్నిరకాలుగా జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే చట్టాన్ని రూపొందించినట్లు పేర్కొంది. ప్రభుత్వం పూర్తిస్థాయి వాదనలు వినకపోవడం సముచితం కాదని పేర్కొన్నారు. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించొద్దని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ చెప్పింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్ అఫీషియో సభ్యులను నియమించొచ్చని.. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదించింది. వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖయ్యాయి. ఇప్పటికే పలుసార్లు విచారించిన సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం విజ్ఞప్తి మేరకు గడువు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5వ తేదీకి వాయిదా వేసింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లప విచారించనున్నది.

## 'అది నా బాధ్యత.. మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుంది'



దిల్లీ: భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్.. ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. దిల్లీలో జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే.. రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే.. సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు.. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## కోహినూర్ వజ్రాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చేస్తారా..? బ్రిటన్ మంత్రి ఏమన్నారంటే?



**దిల్లీ:** బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ వజ్రం విశిష్ఠత గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. దానిని తిరిగి భారత్‌కు ఇచ్చేస్తారా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ బదులిచ్చారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నీ సానుకూలంగా జరిగితే.. అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం రావొచ్చని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇదే అంశంపై భారత్ సాంస్కృతిక శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా ప్రస్తుతం లీసా నాండీ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దిల్లీలో ఆమె మీడియాతో మాట్లాడారు. సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్‌లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. " సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది. ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. అందుకు భారత్ కూడా మద్దతిస్తుందని ఆశిస్తున్నాం" అని లీసా తెలిపారు. భారత్ పర్యటన కోసం శుక్రవారం దిల్లీ చేరుకున్న ఆమె.. సాంస్కృతిక శాఖకు సంబంధించిన పలు ఒప్పందాల గురించి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాగా, భారత్‌కు చెందిన 108 క్యారెట్ల విలువైన కోహినూర్ వజ్రాన్ని 1849లో మహారాజ్ దులీప్ సింగ్.. విక్టోరియా మహారాణికి ఇచ్చేశారు. అప్పటి నుంచి ఆ వజ్రం వారి ఆధీనంలోనే ఉంది. రాణి కిరీటంలో అమర్చారు. అయితే, దానిని తిరిగి తీసుకోవాలని భారత ప్రభుత్వం దౌత్యమార్గాల్లో ప్రయత్నించినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.

# పుట్టిన ఊరుని, కన్నతల్లిని మరువకూడదు







**- వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లే**

**- శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు తీసుకోవడం సంతోషంగా ఉంది**


**- నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- బొమ్మేపర్తి ఆశ్రమం వద్ద మౌళిక వసతులకు నిధులు ఇవ్వాలని మంత్రి పయ్యావులను కోరిన సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 4:** పుట్టిన ఊరుని, కన్నతల్లిని ఎవరూ మరవకూడదని.. వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్టేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలంలోని జయలక్ష్మిపురం వద్ద శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్ లో నిర్వహించిన శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి తో పాటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇతర ప్రజాప్రతినిధులు ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు. శ్రీ నరహరితీర్థ వేద విద్యా నిలయం, శ్రీ జయలక్ష్మీ మాత వైద్యశాల, అన్నపూర్ణ మందిరం నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ... రాప్తాడు నియోజకవర్గంలో ఈ ఆశ్రమం ఉండటం ఎంతో గర్వకారణం అన్నారు. బొమ్మేపర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి శ్రీ సచ్చిదానంద స్వామి అన్నారు. ఈ ఆశ్రమానికి గతంలో చాలాసార్లు వచ్చామని.. అయితే తొలిసారి స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి తన తల్లి పేరుతో ఆశ్రమం నెలకొల్పి.. ఆ మాతృమూర్తికి ఇస్తున్న గౌరవం ఎంతో గొప్పదన్నారు. గతంలో స్వామివారు నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమానికి కూడా తాను హాజరైనట్టు గుర్తు చేసుకున్నారు. ఈ ఆశ్రమం వద్ద కొన్ని అభివృద్ధి పనులు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం నిధులు ఇవ్వాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని ఎమ్మెల్యే సునీత కోరారు...

# గంగను తీసుకువచ్చిన మహనీయుడు భగీరథుడు







**భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఆయన స్ఫూర్తితోనే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయన్న దగ్గుపాటి**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 4:** రాష్ట్రంలో సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ భగీరథుడు కేవలం ఉప్పర కులస్తులకు మాత్రమే దైవం కాదని ఏ పని తలపెట్టిన ఆయన పూర్తిగా నిలిచే దైవమని అన్నారు. భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. లక్ష్య సాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం భగీరథ ప్రయత్నంలా ఉందని అన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షికి ఘన నివాళులు







**- : మానవ ప్రయత్నంతో చాలా పెద్ద సాధనను చేయొచ్చు అనేది చేసి చూపించిన గొప్ప వ్యక్తి భగీరథ మహర్షి**

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**- : నీటి సదుపాయాన్ని రాష్ట్రానికి కల్పించే ఆలోచనతో భగీరథ ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి**

**- : ఎంపీ అంబికా లక్ష్మినారాయణ**

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 04 :** – శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ దగ్గర గల కేర్ & క్యూర్ హాస్పిటల్ ఎదురుగా వున్న భగీరథ మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా కేర్ & క్యూర్ హాస్పిటల్ ఎదురుగా వున్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామని, జిల్లా ప్రజలు అందరికీ భగీరథ మహర్షి జయంతి మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ ప్రయత్నంతో చాలా పెద్ద సాధనను చేయొచ్చు అనేదానికి భగీరథ మహర్షి ఒక ఉదాహరణ అని అన్నారు. మన జిల్లాకు అది వర్తిస్తుందని, కరువు జిల్లా, తక్కువ వర్షంపడే ప్రాంతం అయినా కూడా ప్రభుత్వం నుంచి చేస్తున్న ప్రయత్నాలు అయిన ఉపాధి హామీ పథకం, జల్ శక్తి అభియాన్, లాంటి పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేస్తున్నామన్నారు. అందరూ మంచినీరు, తాగనీటిపై జవాబుదారీగా ప్రవర్తించాలన్నారు.

నీటి సదుపాయాన్ని రాష్ట్రానికి కల్పించే ఆలోచనతో భగీరథ ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి : ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

- ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ భగీరథ జయంతి సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఉన్న సగర ఆత్మీయ బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. భగీరథుడు ఎలాంటి ప్రయత్నాలు చేపట్టారు అనేది గుర్తుంచుకోవాలని, కరువు సీమలో నీటి కోసం తన శక్తి వంచన లేకుండా ధారపోసి భూమి లోపల నుంచి నీటిని తీసుకువచ్చి అపర భగీరథ ప్రయత్నం గురించి మనం మాట్లాడుకుంటామని, ఎంత కష్టంతో కూడుకున్నదైనా సాధించేందుకు మొక్కవోని దీక్షతో ప్రపంచంలోనే మానవాళికి ఉపయోగపడేటువంటిది భగీరథ ప్రయత్నంగా మనం భావించాలన్నారు. అలాంటి నీటి వనరులను గుర్తించి బయటకు తీసుకువచ్చి మనందరికీ స్ఫూర్తిదాయకమైనటువంటి, కఠోరమైనటువంటి శక్తిని చూపించిన మహానుభావుడుగా భగీరథ మహర్షి మనందరి హృదయాలలో నిలిచిపోయారన్నారు. భగీరథ మహర్షి ప్రయత్నాలను ఎలా సఫలీకృతం చేసారో అలాంటి ప్రయత్నాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని, భగీరథ ప్రయత్నంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీటి సదుపాయాన్ని రాష్ట్రానికి కల్పించే ఆలోచనతో పనిచేస్తున్నారన్నారు. భగీరథ మహర్షి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, మనందరికీ ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. భగీరథుడు కేవలం ఉప్పర కులస్తులకు మాత్రమే దైవం కాదని, ఏ పని తలపెట్టినా ఆయన పూర్తిగా నిలిచే దైవమని అన్నారు. భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. లక్ష్య సాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం భగీరథ ప్రయత్నంలా ఉందని అన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్ విండ్ షీల్డ్ విధ్వంసం కేసులో అరెస్ట్



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 4:** గత నెలలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా హెలికాప్టర్ విండ్ షీల్డ్ ధ్వంసం కేసులో 11 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.వీరిలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పరారీలో ఉండగా మిగతా పదిమంది నిందితులను సికేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని ధర్మవరంలో సీనియర్ సివిల్ జడ్జి ముందు హాజరు పరిచారు.జడ్జి వీరికి రిమాండ్ విధించారు.

## మండపేట లో ఘనంగా దాసరి జయంతి వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 04:** తన సందేశాత్మక చిత్రాల ద్వారా అనునిత్యం పేద వర్గాల ఉన్నతి కోసం శ్రమించిన దర్శక రత్న డాక్టర్ దాసరి నారాయణరావు కు భారత రత్న అవార్డును ప్రదానం చేయాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ కామన ప్రభాకరరావు డిమాండ్ చేశారు. దాసరి 78 జయంతి వేడుకలను ఆయన మండపేట మండలం ఏడిద డి.ఎన్.ఆర్. భవన్ ట్రస్టు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి చిత్ర పటానికి కామన పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ డాక్టర్ దాసరి నారాయణరావు ఒక మద్య తరగతి కుటుంబం లో జన్మించి ప్రపంచము లోనే ఒక గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. ముఖ్యం గా చిత్ర పరిశ్రమ లో దాదాపు 160 సినిమాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ బుక్ లోకి ఎక్కిన ఏకైక దర్శకుడు అని పేర్కొన్నారు. రాజకీయ రంగం లో కూడా తనదైన ముద్ర వేసి కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మంత్రి పదవినీ చేపట్టి అనేక మంది నాయకులను తయారు చేశారన్నారు. చిత్ర పరిశ్రమలో గొప్ప గొప్ప నటులను పరిచయం చేయడంతో పాటు నూతన దర్శకులు ఎంతో మందికి మార్గ దర్శకంగా నిలిచారన్నారు. ఏడిద గ్రామం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పార్లమెంటు నియోజక వర్గ నిధులను ఇచ్చి సహకారం అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన సినిమాల ద్వారా సమాజ సేవ కోసం పాటు పడిన గొప్ప నేత అని పేర్కొన్నారు. అన్ని రకాల అర్హతలు ఉన్న వ్యక్తి గా ఆయనకు భారత రత్న అవార్డు ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మిఠాయి లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాడిశెట్టి సత్యనారాయణ, వాసిరెడ్డి బాబురావు, చింతలపూడి బాబీ, ముగ్గుల్ల శ్రీను, వి. చిన్న, గంద్రోతుల సురేష్, కుచ్చు బాబీ, నరేడ్ల సాయి, ఎర్రంశెట్టి పవన్, గంద్రోతుల ప్రభాకర్, రామిశెట్టి సరయ్య, కాకరపర్తి రాంబాబు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకినాడ లో A స్క్వేర్ గోకర్టింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 04:** కాకినాడ జిల్లా కాకినాడ లో A స్క్వేర్ గోకర్టింగ్ ను ప్రారంభోత్సవం లో పౌర సరఫరా శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ,కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ భాస్కర్,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ,కుడా ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

**నల్లమాడ మండల కేంద్రంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త భానుజ ,దుర్గా మౌలాలి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**




**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 04:** టీడీపీకి అహర్నిశలు కృషి చేసి అకస్మాత్తుగా మృతి చెందిన టీడీపీ కార్యకర్త భానుజా, మౌలాలి కుటుంబాలను ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. నల్లమాడ లో టీడీపీ కార్యకర్త భానూజ ,మౌలాలి మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె హుటాహుటిన నల్లమాడకు విచ్చేసి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బానుజ ,మౌలాలి భౌతికకాయానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతురాలు బానుజా భర్త నభి రసూల్ ను ఓదార్చారు. అలాగే మృతుడు మౌలాలి భార్య రమీజా ను వారి కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఓదార్చి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు .టీడీపీ కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా నా చివరి శ్వాస ఉన్నంత వరకు పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్ ,టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు.

అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్.

ఆలయం ఇ. ఓ. బి ఆర్ వెంకటేశులు

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 4:** పట్టణములోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయములో లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవముల వేడుకలు అత్యంత వైభవంగా ఆదివారం సాయంత్రం నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రం ఆలయం నుండి ఉభయ దాతలైన గజనాన్ని పట్టుసాలే సంఘం- సెమీ నారాయణ స్వామి దేవాలయం వరకు మేళ తాళాలతో చేరుకున్నారు. అక్కడ వివిధ పూజలు ముగిసిన తర్వాత తిరిగి చెన్నకేశవ స్వామి ఆలయమునకు చేరుకున్నారు. తదుపరి వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ గజ నాణ్య పట్టు సాలే వారు తెచ్చిన గరుడ ఆహ్వాన చిత్రపటాన్ని ప్రత్యేక పూజలను అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ చక్రధర్లు నిర్వహించారు. తదుపరి భక్తాదులు, పట్టణ పుర ప్రముఖులు, ఆలయ అధికారులు సిబ్బంది నడుమ సాంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించడం జరిగింది. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో ఉభయ దాతలు నడుమ ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



వేడుకలు ఈనెల 14వ తేదీ వరకు నిర్వహించబడును అని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు స్వామి వారిని వివిధ వాహనాల ద్వారా పూజలు నిర్వహించిన తరుపతి పట్టణ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల



పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన కేరళ వాయిద్యం, అన్నమయ్య సంకీర్తనలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, కిట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు అండగా ఉండాలి

- బ్రిస్బేన్‌లో వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ మీటింగ్ విజయవంతం

**అంకుశం న్యూస్ అనంతపురం మే 4 :** ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగు వాళ్ళందరూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని ఎన్నారై విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవడానికి వైఎస్ జగన్ గత ఐదేళ్లలో చేసిన కృషిని ఆస్ట్రేలియాలో ఆలూరు సాంబశివారెడ్డి వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి నేడు బ్రిస్బేన్‌లో నిర్వహించిన వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ పర్యటన మరో విజయవంతమైన అధ్యాయంగా నిలిచింది. ప్రవాసాంధ్రుల విశేష ఉత్సాహం, ఆకాంక్షలతో కూడిన చర్చలు ఈ కార్యక్రమాన్ని భావోద్వేగపూరితంగా మలిచాయి.

**జగనన్న గారి నాయకత్వ విశిష్టతపై స్పష్టమైన విశ్లేషణ**

ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ ు "జగనన్న ఒక నాయకుడు మాత్రమే కాదు - ప్రజల వ్యక్తీకరణకు ప్రతిబింబం. ఆయన నాయకత్వం మానవతా విలువల మీద, నైతిక బాధ్యత మీద నిలిచినది." ఆయన గారి నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల గల సహానుభూతి ఈ భూమిపై అరుదైనదని స్పష్టంగా తెలిపారు.


- మానిఫెస్టో అంటే ఓ కాగితం కాదు, ఓ ప్రజా ఒప్పందం

"ఇతర రాజకీయ పార్టీలకు మానిఫెస్టో అంటే ఎన్నికల నాటికి నాలుగు గదుల్లో తయారైన హామీల కాగితం మాత్రమే. అధికారంలోకి వచ్చాక దాన్ని చెత్త బుట్టలో వదిలేస్తారు. కానీ జగన్ గారి మానిఫెస్టో పాదయాత్రలో 3,648 కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజల బాధలను, అవసరాలను వింటూ




రూపొందించబడింది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 100% అమలు చేశాం ు అది మన వాగ్దానం కాదు, మన కర్తవ్యంగా తీసుకున్నాం. మేమంతా - కార్యకర్తల నుండి సీఎం వరకు - ఐదేళ్ల పాటు గర్వంగా మానిఫెస్టోను చేతిలో పట్టుకుని నడిచాం. ఇదే నిజమైన 'ప్రజల మానిఫెస్టో' అని ఆలూరు సాంబశివారెడ్డి ఆయన వివరించారు.పాలనలో జరిగిన చారిత్రాత్మక విప్లవాలను గుర్తు చేశారులిపాలనా విప్లవం: 15,000 సచివాలయాలు, 2.6 లక్షల వాలంటీర్లు, స్పందన, నిఘా

- ఆరోగ్య విప్లవం: ఆరోగ్యశ్రీ విస్తరణ, ఫ్యామిలీ డాక్టర్, 17 మెడికల్ కాలేజీలు
- విద్యా రంగం: నాడు-నేడు, ట్యాబ్‌లు, విదేశీ విద్య దీవెన, అమృతహస్తం
- ఆర్థికాభివృద్ధి: 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 90ం మౌలిక ప్రాజెక్టులు అమల్లో
- సామాజిక సంక్షేమం: 4.47 లక్షల కోట్ల నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకిప్రజల స్పష్టమైన మూడ్ - మళ్లీ



జగనన్నే కావాలి

బాబు ఇచ్చిన అబద్ధ హామీలను ప్రజలు తెలుసుకుంటున్నారు. ప్రజలకు ఇప్పుడు జగనన్న పాలనలో భద్రత, అభివృద్ధి, న్యాయం ఎలా ఉండేదో గుర్తుకొస్తోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ు ప్రజల తీర్పు నూటికి నూరు శాతం జగన్ గారి పక్షంలో ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రవాసాంధ్రుల సోషల్ మీడియా బాధ్యతపై పిలుపు "సమాజాన్ని మోసం చేసే పచ్చ మీడియా అబద్ధాలను తిప్పి కొట్టేందుకు మనం వాస్తవాలతో స్పందించాలి. వాస్తవాలను గణాంకాలతో చెప్పండి. అభివృద్ధిని డేటాతో చూపించండి. జగనన్న వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రవాసాంధ్రులదే." అని ఆలూరు సాంబశివారెడ్డి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా వైఎస్ఆర్సీపీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, క్వీన్స్ ల్యాండ్ కన్వీనర్ బ్రహ్మ రెడ్డి మరియు పార్టీ మద్దతుదారులు పాల్గొన్నారు.

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక.. జైన మతాచారం 'సంతార'తో మృతి

**భోపాల్:** మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమయ్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది. కాగా, ఆ కుటుంబం ఆధ్యాత్మిక మార్గం వైపు మొగ్గు చూపింది. మార్చి 21న జైన సన్యాసి రాజేష్ ముని మహారాజ్‌ను వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది. మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా వియానాను 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధప్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి. కాగా,



జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది. మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

## 5వ తేదీన బుక్కరాయ సముద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : బుక్కరాయసముద్రం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 04 :** ఈనెల 05వ తేదీన సోమవారం బుక్కరాయసముద్రంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్ట వద్దనున్న శ్రీ సాయిబాబా కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల



వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. బుక్కరాయసముద్రం మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మైసూరు దత్త పీఠం తరహాలో బొమ్మేపర్తి ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలి

శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని కోరిన ఎమ్మెల్యే దగ్గుపాటి

బొమ్మేపర్తిలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న దగ్గుపాటి





**అంకుశం న్యూస్ అనంతపురం మే 4:** మైసూరు దత్త పీఠం తరహాలో బొమ్మేపర్తిలో ఉన్న ఆశ్రమాన్ని కూడా అభివృద్ధి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని కోరారు. రాప్తాడు మండలం బొమ్మేపర్తిలోని జయలక్ష్మిపురం వద్ద శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్ లో నిర్వహించిన శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట, నరహరి వేద విద్యా నిలయం, శ్రీ జయలక్ష్మి మాత వైద్యశాల, అన్నపూర్ణ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మైసూర్ లోని దత్త ఆశ్రమాన్ని తాను సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికం మరోవైపు ఆహ్లాదంతో కూడిన మైసూర్ దత్త ఆశ్రమం తరహాలోనే బొమ్మేపర్తిలో కూడా ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం స్వామి వారు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలను ఆశీర్వదించారు

## టీటీడీ కి భారీ విరాళం

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ 1.5 కోట్లు విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల మే 4:** టీడీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి విరాళం అందజేసిన బెంగుళూరుకి చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్.ఎల్.పి కంపెనీ చైర్మన్ కు విరాళం చెక్కును అందజేసిన కంపెనీ చైర్మన్ యతిష్ సూరినేని



## పుట్టపర్తిలో 5 తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే,4 :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలోలిఈనెల 5 వ తేదీన సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో (వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని) వేళలు మార్పు చేయడం జరుగుతూ ఉంది 5.5.25 తేదీన ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

